ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425

www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 201 గురువారం 14 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

# పొత్తు సరే.. జగన్ పై పోరు సాధ్యమేనా..?

**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 13:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పొత్తులు ఒక కొలిచ్చి వచ్చాయి. సుదీర్ఘకాలంగా జరుగుతున్న చర్చలకు తెరపడింది. టీడీపీ, బీజేపీ, జనసేనల పొత్తు ఫైనల్ అయ్యింది.సీట్ల పంపకాలపైన కూడా క్లారిటీ వచ్చింది. 17 లోక్ సభ, 144అసెంబ్లీ స్థానాలలో టీడీపీ పోటీ చేస్తుంటే, బీజేపీకి ఆరు లోక్ సభ, 10 అసెంబ్లీ స్థానాలు, జనసేనకు 2 లోక్సభ, 21 అసెంబ్లీ స్థానాలను కేటాయించారు. చంద్రబాబు నివాసంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు బై జయంత్ పండా, కేంద్రమంత్రి గజెంద్రసింగ్ షెకావత్ 8 గంటల పాటు సుదీర్ఘ భేటీ తర్వాత పొత్తులు ఫైనల్ అయ్యాయి. అయితే టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తులు ఓకే కానీ మూడు పార్టీల మధ్య క్షేత్ర స్థాయిలో సయోధ్య కుదురుతుందా అన్నదే ఇప్పుడు అన్ని పార్టీల ముందు ఉన్న పెద్ద ప్రశ్న. ఏపీలో త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీల నుండి ఆశావహులు టికెట్లు ఆశించారు. ప్రజల్లోకి వెళ్లి తమకు టికెట్ వస్తుందని, సహకరించాలని కూడా కోరారు. అయితే అనూహ్యంగా పెట్టుకు న్న పొత్తులతో ఆశావహుల ఆశల మీద నీళ్ళు చల్లినట్టు అయ్యింది. దీంతో జనసేన, టీడీపీ, బీజేపీలలో చాలా మంది కీలక నాయకులు తమకు టికెట్ రాని కారణంగా తీవ్ర అసహనంతో ఉన్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు పొత్తులు పెట్టుకున్న అన్ని పార్టీలు కలిసి పని చెయ్యాల్సిన పరిస్థితి. ఎన్నికలకు ఎంతో సమయం లేని ఈ తరుణంలో మూడు పార్టీల నేతల మధ్య క్షేత్ర స్థాయిలో సయోధ్య సాధ్యమవుతుందా? వారు అందరూ కలిసికట్టుగా కూటమి గెలుపు కోసం పని చేస్తారా అంటే కష్టమే అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.టీడీపీ, బీజేపీ, జనసేనలు ఇదే పని ఇంకా కాస్త ముందు చేసి ఉంటే నేతల మధ్య సమన్వయం కుదిర్చే అవకాశం ఉండొచ్చని, కానీ ఇప్పుడు అందుకు సమయం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు మూడు పార్టీల మధ్య ఓట్ల బదిలీ కూడా సాధ్యమవుతుందా అన్నది ప్రధాన ప్రశ్న అని చెప్తున్నారు.మూడు పార్టీలు ఏకతాటిమీద క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తేనే జగన్ ను దీటుగా ఎదుర్కోగలుగుతారు. కానీ అలాంటి పరిస్థితి ఉంటుందా అన్నది పెద్ద ప్రశ్న. ఇక మూడు పార్టీల మధ్య పొత్తు కుదిరిన సమయంలో ప్రధాని మోడీతో ఏపీలో ఎన్నికల ప్రచార సభను

# గీతాంజలికి న్యాయం చేస్తారా.? రాజకీయం చేస్తారా..?



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 13:** రాజకీయం బ్రహ్మరాక్షసి అందులో సందేహంలేదు. ఏపీలో అయితే రాజకీయం మనుషుల్ని పీక్కు తినే బ్రహ్మరాక్షసి. గీతాంజలి అనే యువతి విషయంలో అదే జరుగుతోంది. ఆమె మృతదేహం చుట్టూ చేస్తున్న రాజకీయం , నిజాలు వెలికి తీయకుండా చేస్తున్న తప్పుడు ప్రచారం చూస్తూంటే ఎవరికైనా బాబోయ్ ఇదేం బ్రహ్మరాక్షసి రాజకీయం అనిపించక మానదు.ఎందుకంటే.. గీతాంజలి మృతి వెనుక చాలా మిస్టరీ ఉంది. దాన్ని దాచేసి.. సోషల్ మీడియా పేరుతో రాజకీయం చేస్తున్నారు. గీతాంజలి. ప్రమాదం జరిగిన వెంటనే చనిపోయారు. ఐదు రోజుల పాటు ప్రభుత్వ ఆస్పత్రిలో చావు బతుకులతో పోరాడారు. ఈ మధ్య కాలంలో ఆమె ప్రమాదానికి గురైందని కానీ.. చావు బతుకుల్లో ఉన్నారని కానీ ఎవరికీ తెలియదు. ఆమెతో వీడియోలు చేయించుకుంటున్న వైసీపీ సోషల్ మీడియా టీం సజ్జల భార్గవకు తప్ప. మార్చి ఆరో తేదీన తొలి సారి గీతాంజలి వీడియో పోస్ట్ చేసిన వైసీపీ సోషల్ మీడియా టీం, సజ్జల భార్గవ గీతాంజలి ప్రభుత్వ పథకాలను పొగుడుతున్న వీడియోను మొదటి సాగా వైసీపీ సోషల్ మీడియా వింగ్ మార్చి ఆరో తేదీన మధ్యాహ్నం 3 గంటల సమయంలో పోస్ట్ చేసింది. ఆ వీడియోలు సోషల్ మీడియా టీం డిలీట్ చేసినా.. స్క్రీన్ షాట్లు రెడీగా సాక్ష్యంగా ఉన్నాయి. ఆమె జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని పొడిగిన వైనాన్ని బాగా ప్రజెంట్ చేసుకున్నారు.మార్చి ఏడో తేదీన ఉదయం 11 గంటల సమయంలో గీతాంజలి తెనాలి రైల్వే స్టేషన్‌లో ప్రమాదానికి గురైంది. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేర్చారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మార్చి 11వ తేదీన గీతాంజలి చనిపోయింది . ప్రమాదానికి గురైన సమయంతో సహా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.గీతాంజలి చావు బతుకుల్లో ఉన్న విషయం ఎవరికీ తెలియదు. వైఎస్ఆర్‌సీపీ సోషల్ మీడియా వైరల్ చేసిన వీడియోలో ఉన్న మహిళ ఎవరో కూడా తెలియదు. కానీ ఆ మహిళ చెబుతున్న అంశాలపై ప్రతిపక్ష పార్టీకి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలు మార్చి 7వ తేదీన సాయంత్రం నుంచి ప్రశ్నించడం ప్రారంభించారు. ఇల్లు రాకుండానే అద్దె వస్తుందని..ఐదేళ్లు అమ్మఒడి ఇచ్చారని చెప్పారు. కానీ ఆమె పిల్లలు బడికెళ్లే వయసు లేని వాళ్లే అంటే రైలు ప్రమాదం జరిగిన తర్వాత.. ఆస్పత్రిలో చేరిన తర్వాతనే ఆమె వీడియోల్లోని అంశాలపై ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు ప్రశ్నించడం ప్రారంభించారు. ఇది పదో తేదీ వరకూ జరిగింది. అంటే ఆమె ప్రమాదంలో ఉందని.. ఎవరికీ తెలియదు. దీన్ని బట్టి చూస్తే.. గీతాంజలి ప్రమాదం లేదా ఆత్మహత్య అనేది సోషల్ మీడియా పోస్టుల వల్ల కాదని స్పష్టమవుతుంది. చాలా క్లియర్ గా.. గీతాంజలి ప్రమాదానికి గురైన తర్వాతనే వీడియోలు వైరల్ అయ్యాయి. ఆమెకు ప్రమాదం జరిగినట్లుగా వైసీపీ సోషల్ మీడియాకు తప్ప ఎవరికీ తెలియదు. చనిపోయిన తర్వాత.. ట్రోలింగ్ వల్ల చనిపోయిందంటూ వారే ప్రచారం చేశారు. ఈ డీటైల్స్ అన్ని ఎలా తెలిశాయో మిస్టరీగానే ఉంది. దీనిపై సమగ్ర విచారణ జరపాలని.. ప్రమాదం జరిగిన పరిస్థితులపై పరిశోధన జరిపి ప్రమాదమా లేదా ఆత్మహత్య అనేది తేల్చాలనేది ప్రజలు చేస్తున్న డిమాండ్. ఇందులో ఏ రాజకీయ పార్టీ అయినా ప్రయోజనం పొందేందుకు కుట్ర చేసి ఉంటే.. బయట పెట్టాల్సి ఉంది. తెనాలి రైల్వే స్టేషన్‌లో గీతాంజలి ఉన్న సీసీ టీవీ ఫుటేజీని వెంటనే విడుదల చేయాలి. ఈ అంశంపై అనేక ఆరోపణలు వస్తున్నాయి. పోలీసులు సోషల్ మీడియా మీద నెపంపెట్టి అసలు విషయాన్ని పక్క దోవ పట్టించి.. రూ. 20 లక్షలు సాయం కింద ప్రకటించి.. స్క్రిప్టెట్ స్టేట్‌మెంట్లు ఇప్పించడం కన్నా.. ఓ మహిళ కుటుంబానికి నిజాలేమిటో వెల్లడి చేసి న్యాయం చేయాలి.

# హిందువులతో భారత ముస్లింలకు సమాన హక్కులు..!



**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ మార్చి 13:** భారత పౌరసత్వ సవరణ చట్టం 2019 అమలులోకి వచ్చింది. దీనిపై ముస్లింలలో ఉన్న భయాన్ని కేంద్రం తొలగిస్తూ కీలకమైన ప్రకటన విడుదల చేసింది. హిందువులతో సమానంగా భారత ముస్లింలకు హక్కులు కొనసాగుతాయని స్పష్టం చేసింది.దేశంలోని 18 కోట్ల మంది ముస్లింలు తమ పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి ఎలాంటి రుజువు చూపించాల్సిన అవసరం లేదని తెలిపింది. సీఏఏకి సంబంధించి ముస్లింలు, విద్యార్థులలో ఒక వర్గానికి ఉన్న భయాలను తొలగించడానికి మంత్రిత్వ శాఖ ప్రయత్నించింది, "ఈ చట్టం తర్వాత తన పౌరసత్వాన్ని నిరూపించడానికి ఏ భారతీయ పౌరుడిని ఏ పత్రాన్ని సమర్పించమని అడగదు" అని స్పష్టం చేసింది. డిసెంబర్ 31, 2014 కంటే ముందు భారతదేశానికి వచ్చిన పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నుండి పత్రాలు లేని ముస్లిమేతర వలసదారులకు పౌరసత్వం వేగవంతం చేయడానికి పౌరసత్వ (సవరణ) చట్టాన్ని కేంద్రం సోమవారం నోటిఫై చేసింది. "పాక్, బంగ్లా, ఆఫ్ఘన్ మూడు ముస్లిం దేశాలలో మైనారిటీలను హింసించడం వల్ల, ప్రపంచవ్యాప్తంగా ఇస్లాం పేరు ఘోరంగా చెడిపోయింది. ఏది ఏమైనప్పటికీ, ఇస్లాం శాంతియుతమైన మతం అయినందున, ద్వేషాన్ని, హింసను, మతపరమైన ప్రాతిపదికన ఎలాంటి హింసను ప్రబోధించదు లేదా సూచించదు" అని హోం మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. ఈ చట్టం "హింసల పేరుతో ఇస్లాం మతం కళంకం చెందకుండా రక్షిస్తుంది" అని వివరించింది. పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం భారతీయ పౌరసత్వం పొందేందుకు ప్రపంచంలో ఎక్కడి నుండైనా ముస్లింలకు ఎటువంటి నిషేధం లేదని క్లారిటీ ఇచ్చింది.

# ఎన్నికల ప్రచారానికి జగన్ సిద్ధం..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 13:** ఆంధ్రలో ఎన్నికల హడావుడి మొదలైంది. షెడ్యూల్ రావడమే ఆలస్యం ప్రచార రథాలను కదిలించడానికి, జోరుగా తమ ప్రచారాన్ని ప్రారంభించడానికి అన్ని పార్టీల నేతలు, అధినేతలు రెడీగా ఉన్నారు.ఇందులో భాగంగా తన ఎన్నికల ప్రచారంపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ఈసారి ఎన్నికల్లో కూడా తన స్పీచ్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచేలా చూసుకుంటున్నారు. షెడ్యూల్ విడుదల వెంటనే ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టే విధంగా తమ నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం కూడా చేసేశారు. ఇప్పటికే సిద్ధం సభలతో పలు ప్రాంతాల్లో ప్రజల్లోకి వెళ్లిన జగన్ తన ఎన్నికల ప్రచారాన్ని మరింత గట్టిగా చేయాలని యోచిస్తున్నారు. అందులో భాగంగానే మేనిఫెస్టోపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అందులో కేవలం సంక్షేమాలే కాకుండా ఇతర అంశాలను కూడా జోడించడానికి కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం.అసెంబ్లీ ఎన్నికలు అతి చేరువలోనే ఉన్న నేపథ్యంలో కార్యక్రమాలు, పనులలో ఏమాత్రం అలసత్వం వద్దని పార్టీ శ్రేణులకు సీఎం జగన్ సూచించారు. అంతేకాకుండా తన ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, రోడ్ షోలను కూడా పక్కా ప్రణాళికతో సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. అందుకోసం ప్రత్యేక టీమ్‌తో ఏయే జిల్లాల్లో ఎప్పుడెప్పుడు పర్యటించాలి, ఎన్ని రోజులు పర్యటించాలి అన్న అంశాలపై కసరత్తులు చేస్తున్నారు. దాంతో పాటుగా ఎక్కడెక్కడ సభలు, రోడ్ షోలు నిర్వహించాలని కూడా కీలక నేతలతో చర్చించి ఓ నిర్ణయానికి వస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలోనే సభల్లో ఇచ్చే ప్రసంగాలపై కూడా సీఎం జగన్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. వీటిలో ప్రజాసమస్యలతో పాటు ప్రజలకు తమ ప్రభుత్వం అందించిన పథకాలు, సదుపాయాలను తెలపనున్నారు. వీటన్నింటిని రంగరించి తన ఎన్నికల ప్రచార ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు జగన్. అందులో రోడ్ షోలను కీలక నియోజకవర్గాల్లో భారీగా నిర్వహించాలని కూడా యోచిస్తున్నారు.2019 ఎన్నికల ప్రచారంలో సీఎం జగన్ మేనిఫెస్టో, స్పీచ్ ప్రత్యేక ఎట్రాక్షన్‌గా నిలిచాయి. గత ఎన్నికల ముందు పాదయాత్ర చేసి 151 నియోజకవర్గాల్లో విజయం సాధించిన వైసీపీ.. 2024 ఎన్నికల్లో 'వై నాట్ 175' నినాదంతో ప్రజల చెంతకు వెళ్తున్నారు. అందుకోసం రోడ్‌షోలు, సభలను ఉధృతం చేయడంతో పాటు తమ మేనిఫెస్టోలో కూడా కీలక మార్పులు చేయనున్నారు. 2024 మేనిఫెస్టోలో ప్రజలకు అందించే సంక్షేమ పథకాలే కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం చేసే ప్రాజెక్ట్‌లను కూడా ప్రస్తావించనున్నారని సమాచారం. ఈ నేపథ్యంలోనే వైఎస్ జగన్ 2024 అసెంబ్లీ ఎన్నికల ప్రసంగం ఎలా ఉండనున్నది అనేది హాట్ టాపిక్‌గా మారింది. ఈ ప్రసంగంలో తమ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర, ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేసిన కార్యక్రమాలు వివరించడంతో పాటు అందులో కలిసికట్టుగా వస్తున్న ప్రతిపక్షాల పొత్తులను తూర్పారబట్టడానికి సిద్దమవుతున్నారు సీఎం జగన్.

# జగన్‌కు హైకోర్టు తీర్పు చెంపపెట్టు..!

**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 13:** ఏపీపీఎస్సీని భ్రష్టు పట్టించిన సీఎం జగన్‌కు హైకోర్టు తీర్పు చెంపపెట్టు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. 2018 గ్రూప్-1 నోటిఫికేషన్ ఆధారంగా మెయిన్స్ పరీక్ష రాసి ఎంపికైన అభ్యర్థుల జాబితాను హైకోర్టు నేడు రద్దు చేసిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలో వైసీపీ ప్రభుత్వంపై లోకేష్ విమర్శలు గుప్పించారు. 49 వేల ఓఎంఆర్ షీట్లువైసీపీ గ్యాంగ్ మార్చేసిందని ఆయన ఆరోపించారు. ఏపీపీఎస్సీని జగన్ వైసీపీఎస్సీగా మార్చారని అన్నారు. వైసీపీ సర్కార్ నిరుద్యోగులను నిండా ముంచిందని మండిపడ్డారు. కాగా బుధవారం ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. 2018 గ్రూప్-1 నోటిఫికేషన్ ఆధారంగా మెయిన్స్ పరీక్ష రాసి ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేసింది. పరీక్ష పేపర్లను రెండవసారి, మూడవసారి మూల్యాంకనం చేయడం చట్టవిరుద్ధమని హైకోర్టు ప్రకటించింది. పరీక్షను తాజాగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. పరీక్ష నిర్వహణ, ఎంపిక ప్రక్రియను 6 వారాల్లో పూర్తి చేయాలని స్పష్టం చేసింది.



# వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ ధార క్షమాపణ చెప్పాలి

**ఆంధ్ర ప్రగతి/పాములపాడు మార్చి 13:**కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ లింగాల స్వాములు మాదిగ వాల్మీకి సంఘం స్వామన్న రజక సంఘం నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ 11వ తేదీన జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ ధార మాలల నియోజకవర్గం అని మాల కులాన్ని ఎక్కువ చేసి నియోజకవర్గంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీల ప్రజలు తక్కువ చేయడం తగదని చెప్పి 12వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ సాక్షిగా నిరసన వ్యక్తం చేసిన ఇంతవరకు సుధీర్ ధార ఆ విషయంపై ఎలాంటి స్పందన లేదని వారన్నారు. మేము ఒకటే తెలియజేస్తున్నాం. ఒక కులం వారు ఓట్లు వేస్తే ఎవరు గెలవరని అన్ని కులాల ప్రజల ఓట్లు వేస్తేనే గెలుస్తారన్నారు



ఇంతకుముందు కొత్తగా ఎస్సీ నియోజకవర్గమై నప్పుడు మొదటిసారి ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి గారు గాని ఐజయ్య గాని ఆర్థర్రు కానీ కులాల మధ్య చిచ్చు పెట్టకుండా ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా నియోజకవర్గ ప్రజలకు సేవ చేశారు. కానీ ఇలా కులాల మధ్యన ఏనాడు చిచ్చు పెట్టలేదని వారన్నారు. కొత్తగా ఇక్కడికి వచ్చిందే కాకుండా కులాల మధ్య చిచ్చు రేపుతే సహించేది లేదన్నారు.నియోజకవర్గంలో ఉన్న అన్ని కులాల ప్రజలు సోదర భావంతో బ్రతుకుతున్నారని గుర్తు చేస్తు న్నాం .అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సుధీ ర్ ధార ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాదం కాబట్టి వైస ీపీ అధిష్టానం రాష్ట్రంలో ఒక్కొక్క నియోజకవర్గంలో ఇప్పటికే ఇద్ద రు లేదా ముగ్గురు ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చారు. ఇతనిపై కూ డాపునర్ఆలోచించాలనిమేముతెలియజేస్తాను డిమాండ్ చేస్తున్నాం.

# శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో జరిగే మరణాలపై సమగ్ర విచారణ చేయాలి

**- శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలనా...?**

**మరణశాలనా...? - పసిపిల్లల మరణాలను**

**వైద్యులు కాంట్రాక్ట్ తీసుకున్నారా....?**

**ఆంధ్ర ప్రగతి/బేతంచెర్ల మార్చి 13:**బేతంచర్ల పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో జరిగే మరణాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులైన డాక్టర్లపై తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ యన్నా సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్ దస్తగిరి పట్టణ కార్యదర్శి నాగరాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎల్లకృష్ణ లు డిమాండ్ చేశారు అనంతరం మాట్లాడుతూ పట్టణానికి చెందిన గర్భిణి మహిళకు పురిటి నొప్పులు రావడంతో ప్రసవం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు సోమవారం రాత్రి రావడం జరిగిందని వైద్యశాలలో వైద్యుల అందుబాటులో లేకపోవడంతో మంగళవారం ఉదయం డాక్టర్ వచ్చేంతవరకు వేచి చూడాల్సి వచ్చిందని డాక్టర్ వచ్చిన తర్వాత గర్భిణీ మహిళా పట్ల నిర్లక్ష్యం వహించి సకాలంలో వైద్యం అందించక శిశువుకి ఆక్సిజన్ అందకపోవడంతో తొలి కాన్పు లోనే శిశువు మృతి చెందడం జరిగిందని బాధిత మహిళలు కన్నీటి పర్యంత్రమై రోధించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు దివంగత శేషారెడ్డి ప్రజలకు నాణ్యమైన వైద్యం, మండల ప్రజలు ఎవరు మృతిచెందకూడదని ఆధునిక దర్శకునిగా సుదీర్ఘ ఆలోచనతో తన సొంత నిధులతో ప్రజలకు వైద్యశాల నిర్మిస్తే.... ప్రస్తుతం ఆయన వారసత్వంతో ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ప్రజాసేవ చేయడమే మా లక్ష్యమని ప్రకటించే ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను మరణశాలగా మార్చి వైద్యశాలలో మరణాలను చాలా సర్వసాధారణం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకవైపు మండలంలో 2500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు




జరుగుతున్నాయని చెబుతూ మరోవైపు ప్రభుత్వ డాక్టర్ల ద్వారా అన్యం పుణ్యం తెలియని 250 శిశు మరణాలు కూడా లక్ష్యంగా పెట్టుకున్నారా....? అని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)గా సూటిగా ప్రశ్నిస్తున్నాం దీనికి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ల నిర్లక్ష్య కారణం చేత మరణాలు చాలా సర్వసాధారణమైపోయాయని శిశువును పోగొట్టుకొని బాధలో ఉన్న కుటుంబానికి అండగా ఉండవలసిన అధికార పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు దొరల ఆదేశానుసారంగా అందుకు భిన్నంగా డాక్టర్లకు అండదండలుగా ఉంటూ వాళ్లు చేసే మరణాలకు వకాలత్ తీసుకున్నట్లుగా బాధిత కుటుంబాలను బెదిరించి విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని మరల భవిష్యత్తులో జరగబోయే మరణాలకు మీరు లైసెన్స్ ఇచ్చినట్లేనా అని ప్రశ్నించారు వైద్యశాలలో పనిచేసే డాక్టర్లు చరణ్ రాజ్, సాగరిక, ప్రైవేటు వైద్యం పేరుతో క్లినిక్ల ను ఓపెన్ చేసి రోగులను మరణాల పేరుతో భయభ్రాంతులకు గురిచేసి లక్షల రూపాయలను దండుకుంటున్నారని ఇవన్నీ అధికారుల దృష్టికి అనేకమార్లు తీసుకెళ్లినప్పటికీ అధికారుల్లో చలనం లేదంటే అధికార పార్టీ అండదండలు ఏమాత్రం ఉన్నాయో సామాన్య ప్రజానీకానికి అర్థమవుతుందన్నారు ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, రాజ్యాంగబద్ధ స్వతంత్ర సంస్థలు స్పందించి శిశు మరణాలకు కారణమైన వారిపై సుమోటోగా కేసు నమోదు చేసి మండల ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యమును అందించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించిన జిల్లా ఎస్పీకె.రఘువీర్ రెడ్డి

**- మార్చి 14 న జరగనున్న ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేశాం**

**- బందోబస్తు విధులలో పోలీస్ సిబ్బంది అప్రమత్తతో ఉండాలని దిశానిర్దేశం**

**ఆంధ్ర ప్రగతి/బనగానపల్లె మార్చి 13:** మార్చ్ 14న ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పి కె. రఘువీర్ రెడ్డి తెలిపారు. మార్చి 14న బనగానపల్లి టౌన్ కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు విచ్చేయుచున్న నేపథ్యంలో బుధవారం జిల్లా ఎస్పీ గారు భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.అనంతరం జిల్లా ఎస్పీ గారు బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులను, సిబ్బందిని బనగానపల్లి టౌన్ నందుగల జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేసి బందోబస్తు విధులను నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశంలో నిర్దేశించిన సమయానికి విధులలో హాజరుగా ఉండాలనీ బ్రీఫింగ్ చేశారు. సభకు ఎక్కువ సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా అధికారులను సిబ్బందిని విధులకు కేటాయించడం జరిగింది.మొత్తం సుమారు 1298 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. వీరిలో 02 అడిషనల్ ఎస్పీ లు , 11 మంది డిఎస్పీ లు, 42 మంది సిఐ లు, 85 మంది ఎస్.ఐ లు ,%ూూ×/ూజ% లు 324 మంది,%ూజ% లు 565 మంది,%భూజ% లు 66 మంది,%ూ+% లు 204 మంది





ఉన్నారు. వీరు కాకుండా ఏ.అర్ ఫోర్స్ , స్పెషల్ ఫోర్స్ బీడీ టీమ్స్ మొదలగునవి ఉన్నారు.హెలిప్యాడ్, సభా వేదిక ప్రాంతం, గ్యాలరీలో ఇరువైపులా విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.బస్సులు , కార్లు ,మొదలగు ఇతర వాహనాలు వారికి కేటాయించిన ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది ఒక వరుస క్రమంలో వాహనాలను పార్కింగ్ చేయించాలన్నారు. బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అందరూ తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా మెలగాలని సూచించారు. ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం హెలిప్యాడ్ నుండి సభా వేదిక వద్ద వరకు కాన్వాయ్ ట్రైల్ రన్ నిర్వహించి, అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు తెలియ చేశారు.

## ప్రభుత్వ కనీస మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు

**- జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 13**: ప్రభుత్వ కనీస మద్దతు ధరతో రైతుల నుండి జొన్నలను (మహీంద్రా రకం) క్వింటాలు ధర 3,180 రూపాయలతో మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 255 తేది 12-8-2024 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ కోటా కింద మహేంద్ర వెరైటీ సి-43 జొన్నలను ఈ క్రాప్, %జుఖ్జ% చేయించుకున్న రైతుల నుండి మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామన్నారు.జిల్లాలోని రైతులు ఎవరయితే పౌర సరఫరాల శాఖకు ఇప్పటి వరకు జొన్నలు అమ్మకాలు చేయలేదో వారు మాత్రమే మార్క్ ఫెడ్ కి జొన్నలు విక్రయించేందుకు అర్హులన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చిన్న, సన్న కారు రైతులకు ప్రయోజనం కలిగేలా గరిష్టంగా ఒక రైతుకు 5 ఎకరాల పరిమితిని విధించడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన గోనెసంచులను మార్క్ ఫెడ్ వారే సరఫరా చేస్తారన్నారు. అలాగే రవాణా సౌకర్యం కూడా మార్క్ ఫెడ్ వారే కల్పిస్తారన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితులలో గోనెసంచులు రైతులే తెచ్చుకున్న వాటిని తిరిగి గోనెసంచుల కాంట్రాక్టర్ నుండి తీసుకొని సెంటర్ ఇంచార్జి ద్వారా తిరిగి ఇచ్చేస్తామన్నారు. అలాగే రైతులు సొంత వాహనాలు రవాణాకు ఉపయోగించిన వాటికి సంబందించి బాడుగ కూడా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ నుండి రైతుకు తిరిగి చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు వారి సరుకును జల్లి పట్టి గోనెసంచులలో నింపి లారీలో లోడ్ చేసే వరుకు అయ్యే హమాలీ ఖర్చు మాత్రమే రైతులు భరించాల్సి ఉంటుందన్నారు. జొన్నలు కొనుగోలు సమయంలో బయో మెట్రిక్ వేయుటకు రైతు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని త్వరితగతిన తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.గతంలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 22 వేల మెట్రిక్ టన్నుల జొన్నలను కనీస మద్దతు ధరతో పౌరసరాఫరాల సంస్థ కొనుగోలు చేసిందన్నారు. ప్రధానంగా గడివేముల, వెలుగోడు, పాములపాడు, నంద్యాల, సిరివెళ్ల, ఆళ్లగడ్డ, గోస్పాడు, బండి ఆత్మకూరు మండలాల రైతుల నుండి ప్రభుత్వ మద్దతు ధరతో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జెసి తెలిపారు. జిల్లాలో 14,850 మెట్రిక్ టన్నుల వరకు రైతులు విక్రయించేందుకు ముందుకు వస్తున్నట్లు ఆయన ప్రకటనలో తెలిపారు. రైతుల నుండి కొన్న సరుకులను ఎస్డబ్ల్యూసి, సిడబ్ల్యూసి, మార్క్ఫెడ్ గోడౌన్ లలో భద్రపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జెసి వివరించారు.

## ముద్రగడ వైసీపీ చేరికలో ట్విస్ట్.. రేపటి ప్రోగ్రాం వాయిదా!



**ఆంధ్ర ప్రగతి/తాడేపల్లి మార్చి 13**: కాపు నేత ముద్రగడ పద్మనాభం వైసీపీ చేరిక వాయిదా పడింది. మార్చి 14వ తేదీన కిర్లంపూడి నుంచి తాడేపల్లికి వెళ్లి ఏపీ సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరతానని ముద్రగడ ఇటీవల ప్రకటించారు. కానీ పలు భద్రతా కారణాల రీత్యా ఈ కార్యక్రమాన్ని ముద్రగడ వాయిదా వేసుకున్నారు. కిర్లంపూడి నుంచి తాడేపల్లికి కార్లలో ర్యాలీగా వెళ్లాలని తీసుకున్న నిర్ణయాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కాపు సోదరులకు ముద్రగడ ఓ లేఖ రాశారు.తాను వైసీపీలో చేరతానని ప్రకటించిన తర్వాత.. ఊహించిన దానికంటే కూడా భారీ స్థాయిలో స్పందన వచ్చిందని ముద్రగడ లేఖలో తెలిపారు. అయితే సెక్యూరిటీ ఇబ్బంది వల్ల ఎక్కువ మంది వస్తే కూర్చోవడానికే కాదు.. కనీసం నిలడడానికి కూడా స్థలం సరిపోదని.. అలాగే వచ్చిన ప్రతి ఒక్కరినీ చెక్ చేయడం చాలా ఇబ్బందని చెప్పడంతో తాడేపల్లికి ర్యాలీగా వెళ్లాలన్న నిర్ణయాన్ని రద్దు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 15 లేదా 16వ తేదీన ఒక్కడినే వెళ్లి సీఎం జగన్ సమక్షంలో పార్టీలో చేరతానని వెల్లడించారు. అందర్నీ నిరుత్సాహపరిచినందుకు క్షమించాలని అభిమానులను కోరారు. మీ అందరి ఆశీస్సులు తప్పకుండా అందించాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

## అయ్యలూరులో టిడిపి నాయకులతో సమావేశమైన ఎన్ ఎండి. ఫారుక్



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల రూరల్(మార్చి 13):**నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ టిడిపి నాయకులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఫరూక్ అయ్యలూరు గ్రామ టిడిపి నాయకుల తో చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలు , శంఖారావం కిట్ల పంపిణీ ఎలా జరుగుతుంది అని అడిగి తెలుసుకున్నారు. అలాగే టిడిపి గెలుపులో అయ్యలూరు గ్రామం లో మెజారిటీ తీసుకురావాలని సూపర్ సిక్స్ పథకాలని ఇంటింటికి చేరే విధంగా చూసుకోవాలని అలాగే బీసీ డిక్లరేషన్ ని కూడా ప్రజలకు వివరించాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా ఓటు పై వారికి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యలూరు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు భోజనశాలను ప్రారంభించిన అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 13):** నంద్యాల టౌన్ వెంకటేశ్వరపురం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు కీర్తిశేషులు బొమ్మన రామసుబ్బారెడ్డి ధర్మపత్ని సుశీలమ్మ వార్ల జ్ఞాపకార్థం బొమ్మల తిరుపతి రెడ్డి వారి ధర్మపత్ని లక్ష్మి దేవమ్మ కట్టించిన భోజనశాలను మాజీ మంత్రివర్యులు నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ భోజనాశాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని టౌన్ లలో , గ్రామాలలో దేవాలయాలు , మసీదులు , చర్చిలు అభివృద్ధి చేయాలని తెలుగుదేశం పార్టీ ఏర్పాటు అయిన తర్వాత వాటి అభివృద్ధిలో మా వంతు పాత్ర కూడా చాలా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.


## నంద్యాలలో 758వ బ్రాంచి నేచురల్ బ్యూటీ సెలూన్ ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 13):** నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఆర్జీఎం విద్యాసంస్థల అధినేత మిద్దె శాంతిరాములు ప్రారంభించారు. నంద్యాలలోని ఈ బ్యూటీ సెలూన్ 758వ బ్రాంచి అని, నంద్యాలలో మెట్రో పాలిటన్ సిటీలకు దీటుగా ఇటువంటి పట్టణ ప్రాంతాలతో నూతనంగా ఆధునిక పోవడంతో ఇటువంటి సెల్లులను నిర్వహించడం అభినందనీయమని పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సెలూన్‌లో ప్రత్యేకంగా హైడ్రో ఫేసియల్, మార్చి అఖరు వంకు 25 శాతం డిస్కౌంట్‌తో అన్ని రకాల బ్యూటీ సేవలు చేయనున్నట్లునిర్వాహకులువిజయ్‌కృష్ణ,జస్వంత్, భవ్యల తెలిపారు.



# వైయస్సార్ 4వ విడుత చెక్కుల పంపిణీ

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 13):** నంద్యాల నియోజకవర్గంలోని లబ్ధిదారులకు వైయస్సార్ చేయూత 4విడత చేక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాష,మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి.నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నందు క్రాంతి పథకం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) అద్వర్యం లో నంద్యాల నియోజకవర్గంలోని 45-60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అర్హులైన ప్రతి ఎస్సి ఎస్టీ బిసి మరియు మైనారిటీ అక్క చెల్లమ్మలకు వర్తింపుగా ప్రతి సంవత్సరం 18.750/- చొప్పున ఇప్పటివరకు 4 సంవత్సరాలు కు గాను 75,000/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది అదేవిధంగా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో 8.390 మంది లబ్ధిదారులకు రూ1573.13లక్షలు ,నంద్యాల మండల పరిధిలో 3.660 మంది లబ్ధిదారులకు రూ 686.25 లక్షలు ,గోస్పాడు మండల పరిధిలోని 2.258 మంది లబ్ధిదారులకు రూ 423.328 లక్షలు చెక్కులను ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ,ఎమ్మెల్సీ



ఇషాక్ భాషా, మార్ఖెడ్ చైర్మన్ పి పీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా లబ్దిదారుల కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి,రాష్ట్ర దృశ్యకళాల డైరెక్టర్ సునీత అమృత, డైరెక్టర్ శశికలరెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్,నంద్యాల ఎంపీపీ శెట్టి



ప్రభాకర్,నంద్యాల జుల్లా మహిళ అధ్యక్షురాలు శకుంతలమ్మ,మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ శవాలి, కౌన్సిలర్స్ కో ఆప్షన్ సభ్యులు సర్పంచులు ఎంపీటీసీలు వార్డు వైసిపి నాయకులు గ్రామ వైసిపి నాయకులు.

# గిరిజన విద్యార్థులకు సీఎం జగన్ అత్యధిక ప్రాధాన్యత

**- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**

**ఆంధ్ర ప్రగతి/అనకాపల్లి(మార్చి 13):** వైయస్సార్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని గిరిజన విద్యార్థుల కు విద్యా, వైద్య రంగాలలో అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు.బుధవారం అనకాపల్లి జిల్లా మాడుగుల మండలానికి రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు సందర్శించారు. మాడుగుల మండలంలో ట్రైబల్ వెల్ఫేర్ బాల బాలికల వసతి గృహాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులతో కలిసి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు విద్యార్థుల సమస్యలపై ఆయన అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యల గురించి ఎస్టి కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. హాస్టల్ నుండి కళాశాలకు వెళ్లడానికి మాడుగుల నుంచి వడ్డాది కి 15 కిలోమీటర్ దూరం కావడంతో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. ఇక్కడే విద్యను అభ్యసించడానికి శాశ్వత కళాశాల భవనం ఏర్పాటు చేయాలని విద్యార్థులు కమిషన్కు విన్నవించుకున్నారు. అదేవిధంగా



బాలికల వసతి గృహాన్ని శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేసి మౌలిక వసతి సదుపాయాలు కల్పించాలని కోరారు. ఎన్నో సమస్యలు కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు మినీ ఐటిడిఏ, బాల బాలికలకు శాశ్వత వసతి గృహం భవనం ఏర్పాటు చేసేందుకు ఎస్టి కమిషన్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా మాడుగుల మండలంలోని ప్రతి పేద విద్యార్థులు చదువుకునేలా కళాశాల భవనం ఏర్పాటుకు ప్రభుత్వానికి కమిషన్ తరపున ప్రతిపాదనలో పంపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క చదువే ఆస్తి అని, ప్రతి పేద గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నో పథకాలు అమలు చేస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని తెగలకు చెందిన గిరిజనుల ఆదివాసులకు మెరుగైన వైద్యం అందించడానికి మెడికల్ కాలేజీలు హెల్త్ క్లినిక్ లు సెంట్రల్ యూనివర్సిటీ ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను తీసుకొచ్చి గిరిజనులకు పెద్దపీట వేస్తున్నారన్నారు. అనంతరం వసతి గృహంలో వంట సామాగ్రిలను, స్టాక్ రిజిస్టర్, కూరగాయలను తనిఖీ చేసి వంటగదిని పరిశీలించారు.. మెనూ ప్రకారం తప్పనిసరిగా ప్రతి విద్యార్థికి అమలు చేయాలని ట్రైబల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్ ను కమిషన్కు నివేదిక పంపాలని తాసిల్దారును ఆదేశించారు.

# బీసీల కోసం ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేస్తాం

**ఆంధ్ర ప్రగతి నంద్యాల(మార్చి 13):**నంద్యాల నియోజకవర్గ క్లస్టర్ 4 ఇంచార్జ్ మునియార్ ఖలీల్ ఆధ్వర్యంలో క్లస్టర్ 4 బీసీ డిక్లరేషన్ మీటింగ్ నంద్యాల టీడీపీ పార్టీ కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ బీసీలకు అత్యున్నత స్థానం కల్పించిందని బీసీల పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు. అనంతరం టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల కోసం ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. బీసీలు అభివృద్ధి చెందడానికి ప్రత్యేక నిధులు కేటాయించి వారికి ప్రత్యేక రాయితీలు కూడా




తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తుందన్నారు. అలాగే బీసీలకు అత్యున్నత స్థానం కల్పించిందని పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు అలాగే బీసీలంతా ఏకమై ఈసారి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని కోరారు. టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవింద నాయుడు , వాల్మీకి బోయ సాధికార సమితి జిల్లా కన్వీ నర్ బోయ రామకృష్ణ , ఉప్పరి సాధికార కమిటీ జిల్లా కన్వీనర్ ఉపరి సురేష్ కుమార్ , వడ్డెర సాధికార జిల్లా కన్వీనర్ మంజుల సుబ్బరాయుడు , సైలాబ్ , శేఖర్ , మంగలి సుబ్బరాయుడు , మాజీ కౌన్సిలర్ దేవరపాటి రవి కుమార్, జియాలు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన రైస్ మిల్లును ప్రారంభించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి



**ఆంధ్ర ప్రగతి/పాణ్యం(మార్చి 13):** పాణ్యం మండలంలోని కొనిదేడు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైస్ మిల్లును ప్రారంభోత్సవం చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి, మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి.నంద్యాల జిల్లా పాణ్యం మండలంలోని కొణిదేడు గ్రామంలో ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పుల్లారెడ్డి రైస్ మిల్లును నూతనంగా నిర్మించారు. దీనిని ప్రారంభం చేయడానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొని రైస్ మిల్లును ప్రారంభోత్సవం చేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైసు మిల్లు అనేది పుడ్డు ప్రాసెసింగ్ సదుపాయము ఇక్కడ వరి అన్ మిల్డ్ రైస్ మార్కెట్లో విక్రయించడానికి బియ్యం గా ప్రాసెస్ చేయబడుతుంది, అదేవిధంగా మొత్తం ఉత్పత్తిని వరి పొలాల నుండి సేకరించి ఆధునిక యంత్రాలు మరియు దుమ్ము రహిత వాతావరణంలో మిల్లింగ్ చేసి పరిశుభ్రంగా ప్రాసెస్ చేస్తారు అదేవిధంగా స్టార్టింగ్ యంత్రాల ద్వారా శుభ్రం చేస్తారు. పాలిష్ చేసిన పూర్తి ధాన్యము బియ్యము రంగు సార్టర్ లో క్రమబద్ధీకరించబడుతుంది, ఇది నలుపు బియ్యం పసుపు బియ్యం మరియు తెల్లబొడ్డను తొలగిస్తుంది. అప్పుడు బియ్యం ప్యాకింగ్ విభాగానికి తరలించబడుతుందన్నారు. పాలిష్ చేసిన బియ్యాన్ని నేసిన బస్తాల్లో నింపి మార్కెట్లో విక్రయించేందుకు సిద్ధంగా ఉంచుతారు ఈ రైస్ మిల్లు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలియపరిచారు. కాపు సామాజిక వర్గానికి చెందిన చింతల సుబ్బరాయుడు టిటీఆర్ అసోసియేట్ సభ్యులు, మరియు జూనియర్ న్యాయవాదులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన జాబితాలో అభివృద్ధి చెందిన కులాలను చేర్చే ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి

**- గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రవీంద్ర నాయక్**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 13):** బనగానపల్లె నియోజకవర్గం లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గిరిజనుల అభివృద్ధిపై గిరిజనుల మీద ఉన్నటువంటి ప్రేమ అభిమానం చూపించి గిరిజన జాబితాలో ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను వెనక్కి తీసుకొని గిరిజనుల అభివృద్ధికై తోడ్పడాలని గురువారం జరిగేటువంటి బనగానపల్లె ప్రోగ్రాం కి గౌరవం ముఖ్యమంత్రి రాష్ట్ర వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి జిల్లా ఎస్పీ మేము విన్నపించుకోవడం ఏమనగా మా యొక్క వినతి పత్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కల్పిస్తారని కోరుకుంటూ గిరిజన జాబితాలో ఇతర కులాలకు చేర్చే ప్రతిపాదన వెంటనే వెనక్కి తీసుకొని రేపు జరిగేటువంటి నంద్యాల జిల్లా లో రాష్ట్ర ముఖ్యమంత్రులుజగన్మోహన్ రెడ్డి గారు గిరిజనులకు అండగా నిలబడతారని గిరిజనులకు ఏ కష్టం వచ్చినా కూడా రాయలసీమ ప్రాంతంలో ఎంతోమంది గిరిజనులు ఎనకబడి ఉన్నారని వారికి అండదండలుగా తోడుగా ఉంటారని లేని పక్షంలో రాయలసీమ వ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజనులు ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని కోరుకుంటూ నంద్యాల జిల్లా ఎస్పీకి అదేవిధంగా జిల్లా కలెక్టర్ కి విన్నపించుకుంటూ గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి మృతికి సంతాపంగా వైసిపి మహిళల క్యాండిల్ ర్యాలీ

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 13:** పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా తెనాలికి చెందిన గీతాంజలికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలానికి సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలను ఎమ్మెల్యే అన్నాబత్తుల శివకుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను అందుకున్న గీతాంజలి ఆనందంతో రానున్న ఎన్నికల్లో జగన్నకు ఓటువేస్తానని చెబుతూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. తాను వ్యక్తం చేసిన సంతోషం జీర్ణించుకోలేని పచ్చ సోషల్ మీడియా ఆకతాయిలు చేసిన ట్రోల్స్తో మనస్థాపం చెందిన గీతాంజలి రైలు క్రిందపడి ఆత్మహత్యాయత్నం చేసింది. తీవ్రగాయాలపాలయిన గీతాంజలి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ఈ ఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాధు చేశారు. మృతురాలికి భర్త, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఈ ఘటనకు స్పందించిన ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తగిన సహాయం చేస్తామని పేర్కొన్నారు.గుంటూరు జిల్లా తెనాలికి చెందిన గీతాంజలి మృతికి సంతాపంగా బుధవారం పట్టణంలోని గాంధీ చౌక్ నుండి శ్రీనివాస సెంటర్ వరకు ఎమ్మెల్యే సతీమణి శిల్పా మహిళా బ్యాంక్




చైర్పర్సన్ నాగినిరవిసింగారెడ్డి ఆద్వర్యంలో మహిళలతో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. ఐటీడీపీ మరియు జనసేన సోషల్ మీడియాకు బలైన గీతాంజలికి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే సతీమణి నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ...సోషల్ మీడియా ట్రోలింగ్కు గీతాంజలి మృతి కావడం ఎంతో దురదృష్టకరం అని ఇది ఒక బ్లాక్ డేగా పరిగణిస్తున్నామన్నారు.

తాను ఒక రాజకీయ నాయకురాలిగా ఎమ్మెల్యే సతీమణిగా మాత్రమే కాదని ఒక మహిళలగా ఎంతో ఆవేదనతో ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మానసికంగా కృంగిపోయి ఆత్మహత్మలకు పాల్పడటం ఎంతో దురదృష్టకరం అన్నారు. మానసిక క్షోభకు గురిచేయడం ఎంతమాత్రం సరైన పద్ధతి కాదని, మహిళలు మానసిక స్థైర్యంగా, శారీకరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. అనేక కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇది సరైన నిర్ణయంకాదని, సమస్యలు వస్తే తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరారు. గీతాంజలి ప్రాణాలకు ఎవ్వరు వెనక్కుతీసుకురాలేరని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కోణంలో చూడరాదని, ఒక మహిళకు జరిగిన ఈ ఘటనను అందరు ఖండించాలని దీనికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. శిల్ప మహిళ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవి సింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దేశం సులోచన, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి మహిళా కౌన్సిలర్స్ పట్టణ మహిళలు పాల్గొన్నారు.

# బేటి బచావో- బేటి పడావో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంచు మనోజ్







**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 13):** శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు బుధవారం నాడు బేటి బచావో- బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులు గా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి .రామకృష్ణారెడ్డి, కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి,కళాశాల ఎస్టేట్ మేనేజర్ ప్రగతి రెడ్డి మరియు ముఖ్యఅతిథిగా నటుడు మంచు మనోజ్ మరియు ఐసిడియస్ అధికారులు జి .నాగ సువర్చల (బాలిక శిశు అభివృద్ధి అధికారి), డాక్టర్ ప్రసన్న లత , టి.ఆర్ ఎం చంద్రకళ (సి.డి.పి.ఓ )నంద్యాల అర్బన్ ప్రాజెక్ట్ ,తిరుపతి రావు వరల్డ్ విజన్ ఎన్40,రామారావు (ఫౌండర్, సీ.ఈ.ఓ )మదర్ సొసైటీ ఎన్40 మరియు కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి గారు మాట్లాడుతూ ఆడపిల్లను రక్షించండి, ఆడపిల్లలకు చదువు చెప్పండి అనేది భారతదేశంలోని బాలికల సంక్షేమం కోసం, వారి చదువుల కోసం భారత ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో ఏర్పాటు చేశారు.ఈ పథకం 2015లో హర్యానాలోని పానిపట్లో ప్రారంభించారు. ఆడపిల్లను రక్షించండి అని ముందుగా ఎందుకు చెప్పారంటే ఇప్పుడున్న సమాజంలో ఆడపిల్ల చాలా భయానక వాతావరణంలో పెరుగుతున్నారు .అందుకు ముందుగా ఆడపిల్లను రక్షించండం చాలా ముఖ్యం తననీ రక్షించడంతోపాటు తనని తాను కాపాడుకునే విధంగా తనని తయారు చేయాలి అప్పుడు తను ఒకరి మీద ఆధారపడకుండా తనని తాను రక్షించుకోగలదు.

ఆడపిల్లలలో ముఖ్యంగా ధైర్యాన్ని ఏర్పరచాలి.ఒకప్పటి ఝాన్సీ లక్ష్మీబాయి తన బిడ్డను ఎత్తుకొని మరి యుద్ధంలో పోరాడిన వీర వనిత ఇటువంటి వారు ఎందరో మనకు స్ఫూర్తిదాయకం. ఇప్పుడు ఆడపిల్లల రక్షణ కోసం చాలా మార్గాలు ఉన్నాయి మీరు వాటిని తెలుసుకొని మిమ్మల్ని మీరు రక్షించుకుంటు ఉన్నత స్థానంలో ఉండాలి అని తెలిపారు.కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి మాట్లాడుతు బేటీ బచావో బేటీ పఢావో పథకం జనవరి 22, 2015న స్త్రీ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ యొక్క సంయుక్త చొరవతో బాలికల సాధికారత కోసం సమన్వయ మరియు ఏకీకృత ప్రయత్నాల క్రింద ప్రారంభించబడింది. బేటీ బచావో బేటీ పఢావో పథకం యొక్క లక్ష్యం బాలికల లింగ నిష్పత్తిలో క్షీణతను అరికట్టడం మరియు దేశంలో మహిళా స్థితిని మెరుగుపరచడానికి మహిళా సాధికారతను ప్రోత్సహించడం.మన దేశంలో ప్రతిరోజూ వార్తాపత్రికల్లో , పుట్టబోయే ఆడశిశువు డస్ట్బిన్లో వేశారు అని వార్తాపత్రికలలో లేదా రైల్వే స్టేషన్కు సమీపంలో ఉన్న వార్తలలో మనం చదువుకుంటున్నాము.మన దేశంలో ఏమి జరుగుతోంది? మన సమాజంలో ఎక్కడో రోగగ్రస్త మనస్తత్వం ప్రబలినట్లు ఇది చూపిస్తుంది. బేటీ బచావో బేటీ పఢావో పథకం ఈ అభ్యాసాన్ని ఆపడానికి మరియు ప్రతి బిడ్డ యొక్క ఉనికి మరియు భద్రతను నిర్ధారించే దిశలో ఒక భారీ అడుగు.ఈ బేటి బచావో–బేటి పడావో పథకం ద్వారా ఆడపిల్లలకి రక్షణ– చదువు అందాలని కోరుకుంటున్న అని తెలిపారు. ముఖ్య అతిథి నటుడు మంచు మనోజ్ మాట్లాడుతూ.. ఇంత అవగాహన ఉన్న సమాజంలో ఇప్పటికి కూడా ఆడపిల్లని రక్షించాల్సి వస్తుంది. ఎవరో వస్తారు ఎవరో కాపాడతారు అని కాదు మిమ్మల్ని మీరు కాపాడుకుంటూ రక్షించుకోవాలి మరియు ఇతరులకు మీరు ధైర్యాన్ని ఇవ్వాలి. అలాగే అబ్బాయిలు కూడా మీ ఇంట్లో మరియు మీ చుట్టుపక్కల ఉన్న ప్రతి అమ్మాయిని గౌరవిస్తూ వారిలో ధైర్యాన్ని ఇవ్వాలి. అమ్మాయిలు ఆదిపరాశక్తులు వారు తలుచుకుంటే ఏదైనా చేయగలరు మీరు ధైర్యంగా మిమ్మల్ని మీరు రక్షించుకుంటూ ఉండాలి. మీకు ఇప్పుడు ఎవరి సహాయం అవసరం లేకుండా మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి మొబైల్స్ లో ఎన్నో ఆప్స్ ఉన్నాయి మీరు వాటిని తెలుసుకొండి అని తెలిపారు.డాక్టర్ ప్రసన్న లత మాట్లాడుతు 2015 జనవరి 22 ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ప్రతి ఒక అమ్మాయిని రక్షించాలి–చదివించాలి. ఆడపిల్లలకు పెళ్లి చేసి పంపించాలి అనే ప్రతికూల ఆలోచనని తీసివేయాలి అమ్మాయి– అబ్బాయి ఇద్దరు సమానం. ఇప్పటికి కూడా గిరిజన ప్రదేశాలలో 6,7వ తరగతి వరకే చదివించి పెళ్లి చేసి పంపించాలి , కడుపులో అమ్మాయి ఉంది అని తెలిసిన వెంటనే తనని ఈ భూమి మీదకి రాకుండా చేస్తున్నారు . అలా ఉండకూడదు అలాంటి వాళ్ళందరికీ ఆడపిల్లల విలువ తెలిసేయచేయలనే బేటి బచావో– బేటి పడావో అనే పథకాన్ని తీసుకువచ్చారు. ఇప్పుడు అమ్మాయిలు ప్రతి ఉద్యోగాల్లో అబ్బాయిలతో సమానంగా ఉన్నారు. ఇలానే వాళ్లని అన్నింటిలోనూ ముందుకు వచ్చేలా అబ్బాయిలతో సమానంగా ఉండేలా చేయాలి అని తెలిపారు.టి.ఆర్ యం. చంద్రకళ (సి. డి. పి. ఓ) మాట్లాడుతూ అమ్మాయిలను రక్షిస్తేనే వారు ఉన్నత స్థానంలో ఉండగలరు. సమాజంలో అమ్మాయిల పట్ల జరుగుతున్న వివక్షత , అసమానత్వం కారణంగా 2015 జనవరి 22 బేటి బచావో–బేటి పడావో అనే పథకాన్ని తీసుకొచ్చారు, అప్పటినుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.అమ్మాయిలను రక్షిస్తూ ,వారిలో ధైర్యన్ని ఏర్పరచాలి అప్పుడే వాళ్ళు ఒకరిమీద ఆధారపడకుండా వాళ్ళ కాళ్ళ మీద నిలబడగలరు అని తెలిపారు.విచ్చేసినటువంటి ముఖ్య అతిథిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో సన్మానించడం జరిగింది. చివరగా ఈ కార్యక్రమం జాతీయ గేయ ఆలాపనతో ముగిసింది.

## మహిళల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### - కాంగ్రెస్ నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు సుప్రవీణ

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 13):** రాష్ట్రంతో పాటు దేశంలోని మహిళలంతా అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర మరియు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు సుప్రవీణ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా కేంద్రంలో ముఖాముఖి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సుప్రవీణ మాట్లాడుతూ... గతంలో దేశంలోని మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతో పెద్దపీట వేసిందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ మహిళల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు అల్కాలంబా, ఏపీ పిసిసి అధ్యక్షురాలు షర్మల రెడ్డి , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లాంతాంతియా కుమారి ఆదేశాల మేరకు జిల్లా కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించామన్నారు. నంద్యాల జిల్లాలోని పాత, కొత్త కాంగ్రెస్ నాయకులను కలుపుకుంటూ 75 సంవత్సరాలు చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి మహిళలంతా ఏకమై పూర్వవైభం తీసుకొస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో స్త్రీకి గుర్తింపును కలిగిస్తూ అనేక మంది మహిళలకు ఉన్నతమైన పదవులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. కావున రాష్ట్రంలో 53% శాతం కలిగిన మహిళా ఓటు బ్యాంకును కాంగ్రెస్ పార్టీ వైపు మలుచుకుంటామన్నారు.



వచ్చే ఎన్నికలలో నంద్యాల తో పాటు కేంద్ర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసేందుకు మహిళమంతా సిద్ధంగా ఉన్నామన్నారు. డాక్టర్ అంబేద్కర్ 500 మంది స్త్రీలతో మొదలుపెట్టి రెండు వేల మంది ఉద్యమముగా మార్చి 3000 మందితో విస్తృత సమావేశాలు జరిపి 25,000వేల మందితో బహిరంగ సభలు పెట్టి మహిళ ఐక్యమత్యాన్ని చాటిచెప్పిన వ్యక్తి ఈయని మా ఆదర్శ స్ఫూర్తి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శైలజ, నంద్యాల మండల అధ్యక్షురాలు కటారి రమాదేవి తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## నంద్యాలలో వైసిపికి భారీ షాక్..

### - 36వ వార్డు నుంచి టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు - నంద్యాలను నందనవనముగా తీర్చిదిద్దే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 13):** టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నంద్యాల టౌన్ 36 వ వార్డు నుంచి వైఎస్ఆర్సీపీ నాయకులు మారుతి , రఘు , చిట్టి , ప్రశాంత్, అశోక్, శ్రీను తోపాటు 20 కుటుంబాలు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో టిడిపిలో చేరిక.. వారికి ఫిరోజ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఫిరోజ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నంద్యాలలో అభివృద్ధి చేసింది ఏమీ లేదని సగం సగం రోడ్లకు శిలాఫలకాలు వేసుకుని రిబ్బన్ కటింగ్ చేసుకునేది వైయస్సార్సిపి ప్రభుత్వం అన్నారు. దాదాపు 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్న బ్రిడ్జి కూడా పూర్తి చేసుకోలేని అసమర్ధ పాలన ఈ వైఎస్ఆర్సిపి పాలన అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నంద్యాలను నందనవనముగా తీర్చిదిద్దామని , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వారు తెలియజేశారు.

## 62 కుటుంబాలకు బీమా చెక్కులను అందించిన నాగబాబు



**ఆంధ్ర ప్రగతి/మంగళగిరి(మార్చి 13):** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో 62 కుటుంబాలకు 5 లక్షల రూపాయల బీమా చెక్కులను అందిస్తున్న జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు. ఆళ్లగడ్డ నియోజకవర్గం, దొర్నిపాడు గ్రామానికి చెందిన అమరసాని కృష్ణయ్య ప్రమాద రూపంలో మరణించారు వారి భార్య జ్యోతి గారికి 5 లక్షల రూపాయల బీమా చెక్కును జనసేన పార్టీ పీఏసీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు, ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య.

## ఏపీలో అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తున్న పార్టీలు.. 16న వైసీపీ తుది జాబితా

**ఆంధ్ర ప్రగతి/అమరావతి(మార్చి 13):** ఏపీలో అధికార వైసీపీ పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేసేందుకు కసరత్తులు ముమ్మరం చేసింది. ఈనెల 16న ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నారు. అందరికంటే ముందుగానే జాబితాను సిద్ధం చేసుకున్న జగన్ వాటిని ప్రకటించడంలో జాప్యం చేస్తూ వస్తున్నారు.గత రెండు నెలల ముందు నుంచే సర్వే రిపోర్టు ల ఆధారంగా 50కిపైగా సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానాల్లో అభ్యర్థులను మార్చి ఇతరులకు సమన్వయ బాధ్యతలు అప్పగించి వారికే ఈసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో 175 అసెంబ్లీ సీట్లల్లో 151 స్థానాలను గెలుచుకోగా 25 ఎంపీ స్థానాల్లో 22 ఎంపీ స్థానాలు వైసీపీ, 3 స్థానాల్లో టీడీపీ గెలుచుకుంది.ఇప్పటికే రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షం టీడీపీ, కూటమి పార్టీ జనసేనలకు చెందిన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. టీడీపీ మరో ముందడుగు వేసి ఈనెల 14న రెండో జాబితాను విడుదల చేయనున్నారు. ఈ జాబితాలో కొన్ని పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసే టీడీపీ అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని చంద్రబాబు నాయుడు బుధవారం వెల్లడించారు.

